రిపోర్టర్లు కావలెను

ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు

9908862557

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ప్రకాశం



జిల్లా వార్తలు


బుధవారం | 18-2-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 595 పేజీలు: 2 వెల: రూ.7



# అధ్యక్షా..

# రాళ్లపాడు రైతాంగాన్ని ఆదుకోండి

- రాళ్లపాడు ప్రాజెక్టు సమస్యలపై అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- ఎడమకాలువ పనుల పూర్తి, స్టాప్ లాక్ గేట్లు ఏర్పాటు,
- హెడ్ రెగ్యులేటర్ల ఆధునీకరణ పనులపై అసెంబ్లీలో ప్రస్తావన
- ఎమ్మెల్యే ప్రశ్నలకు జవాబు ఇచ్చిన మంత్రి నిమ్మల రామానాయుడు
- 20 నెలల్లోనే సాగునీటి పనులకు 10.86 కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటన
- రాళ్లపాడుకు 2.54 కోట్లు ఇచ్చామని వెల్లడి
- ప్రాజెక్టు సమస్యలు త్వరలోనే పరిష్కరిస్తామన్న మంత్రి



కందుకూరు, ఫిబ్రవరి17 (జాతీయ వార్త): కందుకూరు నియోజకవర్గానికి ప్రధానంగా తాగునీరుతో పాటు సాగునీరు అందించే రాళ్లపాడు ప్రాజెక్టు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, రిజర్వాయర్ గేట్లు, హెడ్ రెగ్యులేటర్ల ఆధునీకరణపై అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం గళం వినిపించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు కోసం చేసిన కృషిని గుర్తు చేస్తూనే... తక్షణం చేపట్టాల్సిన పనుల గురించి ఎమ్మెల్యే ప్రస్తావించారు. 1958లో నిర్మించిన ఈ ప్రాజెక్టు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. రాళ్లపాడు ఎడమ కాలువ కింద 4,000 ఎకరాల ఆయకట్టు ఉండగా, ప్రస్తుతం కేవలం 1,500 ఎకరాలకు మాత్రమే నీరు అందుతోందని, కాలువను విస్తరించి, చివరన ఉన్న రైతులకు కూడా నీరు అందించాలన్నారు. అలాగే 1996 వరదల తర్వాత ప్రాజెక్టు మరమ్మతుల్లో భాగంగా గేట్లు ఏర్పాటు చేసినా, 'స్టాప్ లాక్ గేట్లు' లేకపోవడంతో నీటి విడుదలలో ఒక్కోసారి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, మెకానికల్ పనులు, మరమ్మత్తులు చేయటం కష్టంగా ఉండడంవల్ల ప్రాజెక్టు భద్రతకు ముప్పు రాకముందే స్టాప్ లాక్ గేట్లను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా పురాతన పద్ధతిలో, రాతి కట్టడంతో ఉన్న హెడ్ రెగ్యులేటర్లను మార్చాలని, ఆధునీకరణ లేకపోవడంతో గతంలో నీళ్లు ఇవ్వటానికి ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. చివరకు జనరేటర్ సహాయంతో నీళ్లు విడుదల చేశామని, ఆధునిక సాంకేతికతతో హెడ్ రెగ్యులేటర్లను ఆపరేట్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. వరదలు వచ్చినప్పుడు, వేసవి కాలాల్లో రైతులు, ప్రజలు ఇబ్బంది పడకుండా తక్షణమే నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

## 20 నెలల కాలంలో.. 48 పనులకు..

## రూ.2.54 కోట్లు మంజూరు



ఎమ్మెల్యే ప్రశ్నకు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పందిస్తూ రాళ్లపాడు ఎడమ కాలువ పనులు అసంపూర్తిగా నిలిచిన మాట వాస్తవమన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2018లో ఈ పనులకు 36.50 కోట్లు మంజూరు చేశామన్నారు. వైఎస్ఆర్సీపీ అధికారంలోకి వచ్చాక ఈ పనులను రద్దు చేశారన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరినట్లుగా రాళ్లపాడు ఎడమ కాలువ పనులు రీ-ఎస్టిమేషన్ వేసి, పనులను పూర్తి చేస్తామన్నారు. రాళ్ళపాడు ప్రాజెక్టుకు సంబంధించి ఈ 20 నెలల కాలంలో 48 పనులకు గాను 2.54 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే కందుకూరు నియోజకవర్గంలో చెరువులు, కాలువల రిపేర్లు, ఇతర ఆధునీకరణ సహా 140 పనులకోసం 8.32 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. రాళ్ళపాడు రిజర్వాయర్ పురాతనమైనదన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరిన విధంగా స్టాప్ లాక్ గేట్లు, హైడ్రాలిక్ గేట్లు, ఇతర మెకానికల్ మరమ్మతులను పరిశీలించి, ఆ పనులను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటామని మంత్రి నిమ్మల రామానాయుడు ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## ప్రకాశం

## వైసీపీ పెంట్రాల గ్రామ అధ్యక్షుడిగా పోతులూరయ్య




**లింగసముద్రం, ఫిబ్రవరి17 (జాతీయ వార్త):** పెంట్రాల గ్రామ పంచాయతీలో వైసీపీ లింగ సముద్రం మండల అధ్యక్షులు నోటి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ కమిటీ, అనుబంధ విభాగాల ఎన్నికలు నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షునిగా కొమ్మి పోతులూరయ్యని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెన్నా కిష్టయ్య, సర్పంచ్ మన్నేపల్లి బాబురావు, చాగం హాజరుత్తయ్యరెడ్డి, గోసు గోపి, బొడ్డు ప్రసాద్, జంపాల వెంకటేశ్వర్లు, మితుకుల్లా ఆంజనేయులు, కిలారి వెంకటేశ్వర్లు, జడ సాల్మన్, జడ కుమార్, ఓరుపల్లి సింహాద్రి, షేక్ షఫీ, చీమల శ్రీనివాసులు, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, డబ్బుగొట్టు కాలేష్, వంకాయలపాటి నరసింహ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం



**ఉలవపాడు, ఫిబ్రవరి17 (జాతీయ వార్త):** మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని స్థానిక నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వేద పండితులచే అంగరంగ వైభవంగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త సురేంద్రా రెడ్డి కైకాల శెట్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మహోత్సవాన్ని తిలకించడానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి వందలాది భక్తులు తరలివచ్చారు.

## చైతన్య నవోదయ పాఠశాల యాజమాన్యాన్ని అరెస్టు చేయండి



**ఉలవపాడు, ఫిబ్రవరి17 (జాతీయ వార్త):** సింగరాయకొండ మండల కేంద్రంలోని చైతన్య నవోదయ పాఠశాల విద్యార్థి మృతికి కారణమైన వార్డెన్‌ను, యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని ఐఎఫ్‌టీయూ ప్రతినిధులతో పాటు తౌషిక్ తల్లిదండ్రులు డిమాండ్ చేశారు. మంగళవారం ఇఫ్టూ ఆధ్వర్యంలో తౌషిక్ కుటుంబీకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇఫ్టూ నాయకులు మాట్లాడుతూ తౌషిక్ మరణాన్ని యాజమాన్యం ఎందుకు దాచిపెట్టిందని ప్రశ్నించారు. పోలీసులు తక్షణమే సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం చైతన్య నవోదయ పాఠశాల యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇఫ్టూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.మోహన్ మాట్లాడుతూ గతంలో కూడా ఈ పాఠశాల విద్యార్థి ఒకరు మరణించాలన్నారు. అధికార పార్టీ నేతల అండదండలు ఉండడం వల్ల వారిని అరెస్టు చేయడం లేదన్నారు. పోలీసులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా విద్యార్థి తౌషిక్ కుటుంబీకులకు న్యాయం చేయాలన్నారు. భవిష్యత్తులో మరిన్ని విద్యార్థుల మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, పాఠశాల అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇఫ్ట్యూ నాయకులతో పాటు తౌషిక్ కుటుంబీకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ



**లింగసముద్రం, ఫిబ్రవరి17 (జాతీయ వార్త):** ప్రముఖ వ్యాపారవేత్త, జంగారెడ్డిపాలెం గ్రామవాసి కమ్మిశెట్టి రామయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి కొట్టే వెంకటనారాయణ పాఠశాల విద్యార్థులకు సుమారు 40వేలు విలువ చేసి స్పోర్ట్స్ మెటీరియల్ వస్తువులను అందజేశారు. మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వీటిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావుకి అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాధవరావు మాట్లాడుతూ గొప్ప దాతృత్వం కలిగిన వ్యక్తి కొట్టే వెంకటనారాయణ అని, చదువుకున్న పాఠశాలకు సహాయం చేయాలని మంచి ఉద్దేశంతో విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేయడం గొప్ప విషయం అన్నారు. పాఠశాలలో ఏ అవసరం ఉన్న ఆయన ముందుంటారని పాఠశాల తరపున ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యా కమిటీ అభినందనలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం ఇదేవిధంగా పాఠశాలకు స్పోర్ట్స్ మెటీరియల్ అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రక్తహీనత నివారణకు
# ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోండి



**గుడ్లూరు, ఫిబ్రవరి17 (జాతీయ వార్త):** జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గుడ్లూరు మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలు, హై స్కూల్స్, అంగన్వాడీ కేంద్రాల్లోని విద్యార్థులు, చిన్నారులకు నులిపురుగులు నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు మింగించారు. గుడ్లూరు హైస్కూల్‌లో డాక్టర్ ఎల్ సాయి ప్రియాంక, డాక్టర్ రమ్య పిల్లలకు మాత్రలు పంపిణీ చేవారు. నుల్లిపురుగుల వలన పిల్లలు పౌష్టికాహార లోపము రక్తహీనతతో బాధపడుతూ ఉంటారన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుకోగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం రామ్మోహన్‌రావు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

### ఉలవపాడులో నేషనల్ డీ వార్మింగ్ డే

**ఉలవపాడు, ఫిబ్రవరి17 (జాతీయ వార్త):** స్థానిక జీవీఎస్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేషనల్ డి వార్మింగ్ డేను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుధారాణి మాట్లాడుతూ ఆరోగ్యంగా పిల్లలు ఎదగాలంటే ఆరోగ్యకరమైన జీర్ణ వ్యవస్థ ఉండాలన్నారు. మనదేశంలో 65 శాతం మంది చిన్నారులు నులిపురుగులతో బాధపడుతున్నారు. నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. అనంతరం డాక్టర్ సుజాత నులి పురుగు మాత్రలైన ఆల్బెండజోల్‌ను విద్యార్థులతో మింగించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

### అల్బెండజోల్ మాత్రల పంపిణీ

1 నుంచి 19సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరూ తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలను వేసుకోవాలని కరేడు వైద్య అధికారి డాక్టర్ ఏ.అనిల్ కుమార్ సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. 5573 మంది విద్యార్థులకు గాను 5460 మంది ఈ మాత్రలు మింగించారు. హాజరు గాని విద్యార్థులకు 24వ తేదీన పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కరేడు వైద్యాధికారి మాట్లాడుతూ నులిపురుగుల ద్వారా పిల్లల్లో శారీరక ఎదుగుదల ఉండక పోవడం, వ్యాధి నిరోధక శక్తి తగ్గతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పకుండా నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, సీతారాములు, వసంత, ఎం ఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.








## ఘనంగా నులిపురుగు నివారణ దినోత్సవం

**లింగసముద్రం, ఫిబ్రవరి17 (జాతీయ వార్త):** మండలంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని 47 ప్రభుత్వ పాఠశాలలు, 5ప్రైవేట్ పాఠశాలలు, 45 అంగన్‌వాడీ కేంద్రాలలో 1 నుండి 19 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలకు మాత్రలను వేశారు. మొత్తం 5,712 మందికి గాను 5,569 మందికి మాత్రలు వేసి, 97.4 శాతం లక్ష్యం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# లింగాకర్షక బుట్టల ప్రాముఖ్యతపై అవగాహన అవసరం




**గుడ్లూరు, ఫిబ్రవరి17 (జాతీయ వార్త):** గుడ్లూరు-2 రైతు సేవా కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం మండల వ్యవసాయ అధికారి బి.రవికుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులను ఉద్దేశించి మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ లింగాకర్షక బుట్టల ప్రాముఖ్యతను అవగాహన కలిగివుండాలన్నారు. పురుగులు, కీటకాల నియంత్రణకు ఈ బుట్టలు దోహదపడతాయని తెలిపారు. రసాయనిక పురుగుమందుల వాడకం తగ్గించి, ఈ విధానాన్ని వినియోగించుకోవాలన్నారు. దీనివల్ల పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. కీటకాలు ఒక ప్రత్యేకమైన ఫేరోమోన్, రంగు, కాంతి, ఆహారం, కోజీ షెల్టర్ వైపు ఆకర్షించబడతాయన్నారు. ఈ ఆకర్శితాలకు అనుగుణంగా కీటకాల ట్రాప్‌లను వాడడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

### 20లోపు ఈ పంట నమోదు చేసుకోవాలి




**లింగసముద్రం, ఫిబ్రవరి17 (జాతీయ వార్త):** ఈ పంట నమోదును ఈనెల 20 వ తేదీ లోపు తప్పనిసరిగా చేయించుకోవాలని లింగసముద్రం ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి సీహెచ్‌వీఎల్ దుర్గ రైతులను కోరారు. తిమ్మారెడ్డిపాలెం, లింగసముద్రం గ్రామాలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ- పంట నమోదు, ఈ- కేవైసీ విధానాన్ని నమోదు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 20వ తేదీ వరకు సమయం ఇచ్చిందన్నారు. రబీ సీజన్లో ఎవరైతే పంటను సాగు చేశారో వారి వివరాలను సంబంధిత రైతు సేవా కేంద్ర సిబ్బందికి తెలియచేసి ఈ- పంట నమోదు చేయించుకోవాలన్నారు. సారి రైతులు తప్పనిసరిగా ఈ కేవైసీ కూడా పూర్తి చేసుకోవాలన్నారు. ఇప్పటికీ మండలంలో 82 శాతం ఈ పంట నమోదు పూర్తి అయిందని తెలిపారు.

### నలదలపూరులో పొగాకు రైతుల క్షేత్రదినోత్సవం



**వలేటివారిపాలెం, ఫిబ్రవరి17 (జాతీయ వార్త):** కందుకూరు 27వ వేలం కేంద్రం పరిధిలోని నలదలపూరులో మంగళవారం సిరి - ఎఫ్‌సిఆర్-15 వంగడాల మధ్య ఉత్పత్తి, నాణ్యతలో పోలిక అనే అంశం మీద రైతులకు, సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేలం నిర్వహణ అధికారి బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ అడుగు ఆకులు వొదిలేసి పక్వానికి వచ్చిన వాటిని మాత్రమే రెలచాలన్నారు. ఆకు అల్లిక సమయంలో టార్పాలిన్ పట్టాలు విడిగా వాడాలన్నారు. గ్రేడింగ్ సమయంలో బుట్టలను అందుబాటులో ఉంచుకొని అన్యపదార్థాలను అందులో వేయాలని చెప్పారు. బారన్లో క్యూరోమీటర్ ఉపయోగించాలన్నారు. దీనివలన అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. బ్యారెన్‌లో క్యురింగ్ సమయంలో తీసుకోవలసిన మెలుకువలు, క్యూరింగ్, గ్రేడింగ్ అప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు,పొగాకులో అన్యాపదర్థాలు కలవకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రైతులకు సవివరంగా వివరించారు. సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ రాజా గోపాల్ మాట్లాడుతు శాస్త్ర సాంకేతికత వైపు దృష్టి సాధించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులతో పంటలలో తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. ఐ.టి.సి జి.పి.ఐ ప్రతినిధులు విజయ్ కుమార్ సుబ్బానాయుడులు మాట్లాడుతూ సిరి ఎఫ్‌సీఆర్ -15 వంగడాల మధ్య పోలికలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546